# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల – షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక

# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల - షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక

1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ఉపప్రణాళిక చట్టం 2013 (నిధుల ప్రణాళిక, కేటాయింపులు మరియు నిధుల వాడుక) చట్టం సంఖ్య.1 క్రింద ప్రవేశపెట్టబడింది.

2 ఆంధ్రప్రదేశ్ నందు 2010-11 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాల జనాభా 17.1 శాతం మరియు 5.53 శాతం షెడ్యూల్డ్ తెగల జనాభా ఉన్నట్లుగా గుర్తించడమైనది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, 2014 ప్రకారం ఖమ్మం జిల్లాలోని 7 మండలాలు (5 పూర్తి మరియు 2 సగం మండలాలు) కూడా ఆంధ్రప్రదేశ్‌లో చేర్చబడ్డాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రణాళిక పథకాలలో మరియు బడ్జెట్ అంచనాలలో ఆయా జనాభా శాతం ప్రకారం పై చట్టం ప్రకారం కేటాయింపులు జరుపబడ్డాయి.

3 ఇందులో భాగంగా షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల అభివృద్ధి కౌన్సిల్‌కు చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఉంటారు. ఈ కౌన్సిల్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల మరియు తెగలకు సంబంధించిన విషయాలలో రాష్ట్రప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలలో సలహాలు ఇస్తుంది.

4 జిల్లా కలెక్టరుగారి ఆధ్వర్యంలోగల జిల్లా పర్యవేక్షణ కమిటీకి కూడా సలహాలు, సూచనలు ఇవ్వబడతాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు పథకం వారీగా, గ్రామ పంచాయితీ వారీగా మరియు లబ్దిదారువారీగా లభించిన భౌతిక మరియు ఆర్థిక లబ్ది వివరాలను ఎప్పటికప్పుడు వెబ్ పోర్టల్ నందు పొందుపరుస్తారు. తద్వారా ఆయా పథకాలను సమన్వయం చేయడమే కాకుండా, పథకం అమలు, ఖర్చు వివరాలు మరియు పథకం ద్వారా లభించిన ఫలితాల్ని అంచనా వేయడానికి వీలవుతుంది.

5 2018-19 సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు ఉపప్రణాళిక క్రింద రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక మరియు కేంద్ర సహాయ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక పథకాల క్రింద 44482.39 లక్షలు మరియు 13402.57 లక్షల రూపాయలు వరుసగా ఆ రెండింటికి కేటాయించబడ్డాయి.

6 ఈ చట్టం ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల రైతుల అభివృద్ధిని రాబోయే 10 సంవత్సరాలలో ఆర్థికపరంగా, సామాజిక పరంగా, విద్యాపరంగా తీర్చిదిద్ది, తద్వారా వారికి సమాజంలో సమాన గుర్తింపు, తగిన హోదా కల్పించి మిగిలిన సామాజిక వర్గాలవారితో సమానంగా చేయడానికి నిర్దేశించబడింది.

7 షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలలోని వర్గాలలోని వెనుకబాటుతనాన్ని తగ్గించడం ద్వారా ఆయా వర్గాలు ఆర్థికంగా పునరుజ్జీవింపబడతాయి.

8 ఈ షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ఉపప్రణాళిక అమలుతీరు, అభివృద్ధిని సాంఘిక సంక్షేమ శాఖ మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖామాత్యులుగారి ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరగుతుంది.

9 వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు వీలుగా వ్యవసాయ పనిముట్లు రాయితీని 50 నుండి 70 శాతం వరకు పెంచడం ద్వారా ఎక్కువ మంది షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల రైతులు లబ్ది పొందేందుకు వీలు కల్పించారు.

## ఆంధ్రప్రదేశ్ 2010-11 జనాభా లెక్కల ప్రకారం

| | | |
|---|---|---|
| 1. | మొత్తం ఆంధ్రప్రదేశ్ జనాభా | 4,93,86,799 |
| 2. | షెడ్యూల్డ్ కులాల జనాభా | 84,45,398 (17.1%) |
| 3. | షెడ్యూల్డ్ తెగల జనాభా | 27,39,919 (5.53%) |
| 4. | మొత్తం రైతుల సంఖ్య | 76,21,118 |
| 5. | షెడ్యూల్డ్ కులాల రైతుల సంఖ్య | 7,13,038 |
| 6. | షెడ్యూల్డ్ తెగల రైతుల సంఖ్య | 3,87,053 |
| 7. | మొత్తం సాగు చేయబడుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 80,96,441 |
| 8. | షెడ్యూల్డ్ కులాల రైతులు సాగు చేయుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 5,12,932 |
| 9. | షెడ్యూల్డ్ తెగల రైతులు సాగు చేయుచున్న విస్తీర్ణం (హెక్టార్లలో) | 4,77,432 |
| | సరాసరి విస్తీర్ణం (హెక్టార్లలో) షెడ్యూల్డ్ కులాలు | 1.80 హె|| |
| | షెడ్యూల్డ్ తెగలు | 3.08 హె|| |